పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 30, 2019.

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను 91.21శాతం పరిష్కరించే విధంగా అధికారులు పని చేస్తున్నారని వీటిని మరింత సంతృప్తికరంగా ఉండే విధంగా పని చేయాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సూచించారు. బుధవారం కలక్టర్ తన కార్యాలయ సమావేశపు మందిరంలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ తో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ పెండింగ్ అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెన్షన్, రేషన్ కార్డులు జనవరి 1వ తేదీ నుండి గ్రామ సచివాలయాల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఉగాధి నాటికి ఇళ్ల పట్టా కార్యక్రమం ఉంటుందని వీటికి కావలసిన కార్యచరణ ప్రణాళిక అనుగుణంగా పనిచేయాలన్నారు.

వైఎస్ ఆర్ రైతు భరోసా కింద జమ అవుతున్న మొత్తాన్ని సంబంధిత రైతుకు ఆయా బ్యాంకులో ఏమైనా లావాదేవీలుంటే ఆ ఖాతాకు ఈ మొత్తాన్ని బ్యాంకర్లు ఎట్టి పరిస్థితిలో సర్ధుబాటు చేయకూడదని కలక్టర్ తెలిపారు. ఈ పథకం క్రింద ఇంకా ఆధార్ తో అనుసందానం కాని ఖాతాలను రెవెన్యూ శాఖ అనుసందించాలన్నారు. రైతు భరోసా అమలులో ప్రజా ప్రతినిధుల ఖాతాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల భారీ వర్షాలకు పంట నష్టాలను ఖచ్చితంగా గుర్తించాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశించారు.

జిల్లాలో జరుగుతున్న ఎలక్టోర్ వెరిఫికేషన్ ప్రోగ్రామ్ ను అనుకున్న లక్ష్యాల ప్రకారం పూర్తి చేయాలని తాహసిల్ధార్లులకు కలక్టర్ ఆదేశించారు. నవంబరు, డిశంబరు నెలల్లో సీజనల్ డిసీజ్ అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ లాంటి కేసులు పెరగకుండ తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. బ్లాక్ స్పార్టుగా గుర్తించిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. సాలిడ్ వేస్టుమేనేజ్మెంట్ కేంద్రాలను వినియోగంను తెచ్చే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలన్నారు. పోషన్ అబియాన్ కింద బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని తల్లిబిడ్డ ఇద్దరికి అందించే విధంగా పరివేక్షణ చేయాలన్నారు.

ఉపాధి హామీ పథకం కింద ప్రతి నియోజక వర్గానికి 10కోట్ల రూ.లు విడుదల కానున్నాయని పెద్ద మొత్తంలో పనులు జరిగే విధంగా ప్రణాళిక బద్దంగా చేపట్టాలన్నారు. వైఎస్ఆర్ చేనేత భరోసా పథకం క్రింద మగ్గం నేస్తున్న ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే లబ్ధి చేకూర్చే విధంగా ఎంపిడిఓలు పరివేక్షించాలన్నారు. ఈ పథకానికి అక్టోబరు 31వ చివరి తేదీ అని లబ్ధిదారుల జాబితాను నవంబరు 4వ తేదీన అన్ని గ్రామపంచాయితీల వద్ద ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఎమైన అపోహలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద ఇప్పటివరకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వారు దరఖాస్తు చేసుకోవచ్చునని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)

పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 30, 2019.

గ్రామ సచివాలయ నియామక పరీక్షలు రాసిన వారికి 15మార్కులు అన్ని కేటగిరిల వారికి కలపనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. మార్కులు ఇవ్వడం ద్వారా ఎవరికి నష్టం ఉండదని అన్ని కేటగిరిల వారికి ఇది వర్తిస్తుందన్నారు. దీని వలన కటాఫ్ మార్కులు కంటే తక్కువ వచ్చిన వారికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని కలక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియను శనివారం నాటికి పూర్తి చేయాలని మరసటి రోజు నియామకాలు జరగాలన్నారు. నియామకాలు పొంది ఉద్యోగంలోజాయింన్ కాకపోతే వీటిని ఖాళీగా పరిగణించి ప్రభుత్వం రెండవ దఫా నిర్వహించే గ్రామ సచివాలయాల నియామకాలకు సిపార్సు చేయడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు.

( సమాచార శాఖచే జారీ)